విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 24, జూన్ 2025

అలుపెరగని పోరాట యోధుడు కామ్రేడ్ రామిరెడ్డి..

రామిరెడ్డి కుటుంబానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శ

విశాలాంధ్ర-యాడికి(పెద్దవడుగూరు మండలం): కామ్రేడ్ రామిరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు.సోమవారం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఆయన స్వగృహానికి కె .రామకృష్ణ వెళ్లి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ రామిరెడ్డి సిపిఐ పార్టీకి ఆకర్షితులై 1976 వ సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి సిపిఐ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీ చేపట్టే ఉద్యమాలు పోరాటాల్లో రైతుల పక్షాన చురుగ్గా పాల్గొంటూ మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నిరంతరం పెద్దవడుగూరు మండలం నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాలు రైతుల పక్షపాతి సిపిఐ పార్టీ లో ప్రజా సమస్యల పైన అనేక ఉద్యమాలు పోరాటాలు సమస్యల పరిష్కారం కోసం, కృషిచేసి మండలంలోని ప్రజల మన్నలను పొందారన్నారు. అదేవిధంగా 1995లో పెద్దవడుగూరు సర్పంచ్ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీచేసి ఘన విజయం సాధించాడు. 1995 నుండి 2000 సంవత్సరం వరకు పెద్దవడుగూరు మండల సర్పంచ్‌గా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తూ గ్రామపంచాయతీ ప్రజల మన్ననలను పొందారు. మండలంలోని పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పెత్తనం దారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారున్నారు. రామిరెడ్డి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న, రంగనాయకులు, హుస్సేన్ పీరా, రామయ్య, సుధాకర్ గౌడ్ ఓం నారాయణ శ్రీనివాసరెడ్డి, గొడ్డలి రాముడు, ఉన్నారు.

అనంతలో యువత పోరు..

- చంద్రబాబు మోసాలపై గర్జన
- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం అందజేత
- సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.. ఉద్యోగం పోయింది'.., కల్లబొల్లి మాటలొద్దు..మాకు ఉద్యోగాలు కావాలి.., లోకేష్‌కు ఉద్యోగం వచ్చే..మా ఉద్యోగం పోయె.., 'రూ.3 వేల నిరుద్యోగ భృతి ఏదీ?'.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. యువత పోరుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఏడాది గడిచినా ఒక్క నిరుద్యోగికి కూడా రూ.3 వేల నిరుద్యోగ భృతి అందలేదన్నారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయి రూ.7200 కోట్లు అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు కాలర్ పట్టుకోవాలా? పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలా? లోకేష్ కాలర్ పట్టుకోవాలా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు. నమ్మిఓట్లు వేసిన ప్రజలను చంద్రబాబు మోసం చేశారనికేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. రెడ్ బుక్‌పై ఉన్న శ్రద్ధ హామీల అమలులో లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచారని వైసీపీ యువజన విభాగం గుంతకల్లు, రాయదుర్గం నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్, రవీంద్రారెడ్డి అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే వర్క్ ఫ్రం హోం అంటూ ఊదరగొట్టా రని, ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. డీఆర్వో మలోలను కలిసి వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, గోచర్ల ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, సురేష్, సభ్యులు కుల్లాయప్ప, సోహెల్, సాయికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం నాయకులు మణికంత రాయల్, బాబు, మైను, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

- ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు
- బొందలవాడ గ్రామం వద్ద ప్రమాదం

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని బొందలవాడ గ్రామం వద్ద సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. వివరాల్లోకి వెళితే బొందలవాడ గ్రామానికి చెందిన నాగభూషణ అతని అక్క నాగలక్ష్మికి ఆరోగ్యం బాగా లేదని నార్పలకు ద్విచక్ర వాహనంలో వచ్చి హాస్పిటల్లో చూపించుకొని తిరిగి వెళ్తుండగా అటుగా వస్తున్న బైక్ ముందర టైర్ పగిలి, అదుపుతప్పి వీరిపై దూసుకువచ్చిందని, కిందపడ్డ నాగభూషణ అక్కడికక్కడే మరణించగా, ఇద్దరికి గాయాల య్యాయి. గాయపడిన వారిని 108లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుని భార్య అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'షీ రిప్రెజెంట్స్ 2025'కు వజ్రకరూరు సర్పంచ్ ఎంపిక..

28 నుండి ఢిల్లీలో శిక్షణ తరగతులు ..

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసా ఢిల్లీలో జరగనున్న "షీ రిప్రెజెంట్స్-2025" అనే ప్రతిష్టాత్మక నాయకత్వ అభివృద్ధి కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ అనే ప్రఖ్యాత సంస్థ దేశవ్యాప్తంగా ఎంపికైన మహిళా ప్రజాప్రతినిధుల కోసం నిర్వహిస్తోంది. ఈ ఏడాది 45 మంది మహిళా ప్రజాప్రతినిధులు మాత్రమే ఎంపిక చేయబడగా, అందులో మోనాలిసా ఒకరు. "షీ రెప్రెజంట్స్ 2025" కార్యక్రమం ఈ నెల 28 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు 7 రోజుల శిక్షణా తరగతులు ఉంటాయి. ఎంపికైన వారికి పాలన, కమ్యూనికేషన్, ప్రజా నైతికత, నాయకత్వ నైపుణ్యాలు, సమస్య పరిష్కార పద్ధతులు, పార్లమెంటు సందర్శన తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులతో, నిపుణులతో, దేశంలోని అనుభవజ్ఞులైన నాయకులతో ప్రత్యక్ష సంభాషణలు జరుగుతాయి. ఈ సందర్భంగా మోనాలిసా మాట్లాడుతూ పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు, వారికి అవసరమైన శక్తి, జ్ఞానం నెట్‌వర్క్‌ను అందించేందుకు ఏర్పాటు చేయబడిం దన్నారు. రాజకీయాలకు అతీతంగా దేశ రాజకీయాల్లో నైతికతతో కూడిన నాయకత్వాన్ని తయారుచేయడమే లక్ష్యం అన్నారు.

ఏపీపీఎస్సీ సభ్యుడిగా జేఎన్‌టీయూ ప్రొఫెసర్ శశిధర్ నియామకం..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సి.శశిధర్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన (ఏపీపీఎస్సీ) సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం పట్ల విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

బిల్లులు చెల్లించకుండా వేధింపులు

నల్లగొండ మహిళ సర్పంచ్ ఆవేదన

విశాలాంధ్ర-గుంతకల్లు : గత 8 నెలల నుండి బిల్లులు చెల్లించకుండా పంచాయతీ అధికారులు వేధిస్తున్నారని నల్లగొండ సర్పంచ్ భాగ్యలక్ష్మి సోమవారం పత్రికలో విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్, నూతన మోటర్ల బిగింపు, శానిటేషన్, వీధిలైట్లు తదితర పనులకు బిల్లులు, ఓచర్లు, ఎంబుక్ రికార్డులు(రూ.1.45 లక్షలు) సక్రమంగా అందజేశామని, గ్రామ పంచాయతీలో రూ.4,20,000 నిధులు ఉన్నా బిల్లుల మంజూరు చేయకుండా మహిళ అని చూడకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని కంటతడి పెట్టారు. ఈ విషయమై కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సాక్షాలతో అందజేసినా ఫలితం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మహిళ సర్పంచులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

శింగనమల ఏపీవోగా భాగ్యలక్ష్మి..

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల ఏపీవోగా భాగ్యలక్ష్మి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2 నెలల నుండి శింగనమలలో పనిచేయుచున్న శ్రీదేవి బదిలీపై వెళ్లడంతో అప్పటి నుండి ఆ స్థానం ఖాళీగా ఉంది. బొమ్మనహాల్ మండలం ఏపీవోగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి శింగనమలకు బదిలీపై వచ్చారు. సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఉపాధి కార్మికుల పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు కోసం కృషి చేస్తానన్నారు.

తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం ట్రయల్ రన్ విజయవంతం

విశాలాంధ్ర-ఉరవకొండ: పీఏబీఆర్ తాగునీటిని కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తీసుకురావడానికి రూ.16.35 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన తాగునీటి పైప్ లైన్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు కాంట్రాక్టర్లు పంపింగ్ సంబంధించి ట్రైల్ రన్ నిర్వహించారు. పైప్ లైన్ యొక్క నాణ్యత, పనితీరు భద్రతను వారు పరిశీలించారు. ఇది పూర్తిగా విజయవంతం అయినట్లు వారు తెలిపారు. గత అనేక రోజులుగా ఉరవకొండ పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులకి గురవుతున్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో కాంట్రాక్టర్లు, అధికారులు అతి తక్కువ సమయంలోనే పైప్ లైన్ యొక్క నిర్మాణ పనులను పూర్తి చేశారు. మరో వారం పది రోజుల్లో పూర్తిస్థాయిలో ఉరవకొండ పట్టణ ప్రజలకు తాగు నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాల త్రిపుల్ ఈ విభాగాధిపతి వై.సురేష్ బాబు బదిలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ట్రిబుల్ ఈ శాఖ విభాగాధిపతి వై. సురేష్ బాబు బేతంచర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఈయన ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో దాదాపు 7 సంవ త్సరాలు తమ సేవలను అందిం చారు. ఈయన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సుకు సంబంధిం చిన ప్రయోగశాలలను అభివృద్ధి చేయడంలో ప్రిన్సిపాల్‌కు ఎంతో సహకరించారు. అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కళాశాల శిక్షణ మరియు ప్రాంగణ నియమాధికారి ఏస్. అలీహఫ్ హుస్సేన్‌తో సంయుక్తంగా పనిచేసి చేశారు. సుమారు పది పరిశ్రమలతో ఒప్పందాలను కుదుర్చుకొని విద్యార్థులకు పరిశ్రమలలో శిక్షణకు అవకాశము కల్పించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సురేష్ బాబు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అంతర్గతంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

అందరి సహకారంతోనే రెండోసారి కన్వీనర్ పదవి ..

విశాలాంధ్ర-రాప్తాడు : ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరాం ఆశీస్సులతో, టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కనగానపల్లి మండలానికి రెండోసారి టీడీపీ కన్వీనరుగా తనకు అవకాశం వచ్చిందని యాతం పోతులయ్య అన్నారు. మండలంలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సామాన్య కార్యకర్తగా ఉన్న నాకు 2022లో మండల కన్వీనర్ బాధ్యత అప్పగించారన్నారు. నాటి నుంచి నేటి కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే క్షేత్రస్థాయిలో టీడీపీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీ కోసం అహర్నిశలు పోరాడానన్నారు. మరోసారి మండల కన్వీనర్‌గా ఎంపిక కావడం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానన్నారు..

త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేస్తాం

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని ఎంపీడీవో మమతా దేవి పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధుతో, పిఆర్ ఇంజనీర్ రమణయ్య కలిసి కంకర తేలిన రోడ్డుతో పాటు మూగేత్తంపల్లి నుండి గూగుడు వరకు ఉన్నటువంటి తారు రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కుళ్ళాయి స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వాహనదారులకు ఏ ఇబ్బంది లేకుండా హెచ్.ఎల్.సి కెనాల్ నుండి మూగేతంపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేస్తామని, అదేవిధంగా మూగేతంపల్లి నుండి గూగుడు వరకు ఉన్న రోడ్డు ఎంపీ నిధుల కింద 40 లక్షల రూపాయలతో ప్యాచ్ వర్క్‌లకు ప్రతిపాదనలు పంపామని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.

ఆర్‌డీటీని రెన్యువల్ చేయండి..

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంట గ్రామం లో సర్పంచ్ వై, వన్నూరమ్మ భర్త వై,హనుమంతు, కనేకల్ వైఎస్ఆర్ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌కు ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేసేటట్లుగా జిల్లా అధికారులకు, మంత్రుల ద్వారా కేంద్ర ప్రభుతానికి అందజేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గోశాలను పరిశీలించిన ఉపకమిషనర్

విశాలాంధ్ర-గుంతకల్లు : కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయానికి సమీపంలో ఉన్న తోటలో దాతల సహకారంతో నిర్మిస్తున్న గోశాలను సోమవారం ఆలయ ఉప కమిషనర్ వాణి పరిశీలించారు. దేవాలయానికి వచ్చే భక్తులు స్వామి వారి ప్రీతి కోసం చేసే గోదానాన్ని తిరస్కరించలేని పరిస్థితి ఉందన్నారు. అందువల్ల దాతల సహకారంతో నూతనంగా విస్తారంగా ఉండే గోశాల నిర్మించడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

సర్వేయర్ల సమస్యలు పరిష్కరించండి



విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : గ్రామ సర్వేయర్లుకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని గ్రామ సర్వేయర్లు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ మునివేలు, మండల సర్వేయర్ రవితేజకు వినతిపత్రం అందించారు. బదిలీల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని దీనిపై దీంతో శాంతియుతంగా పెన్‌డౌన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమోషన్ విషయంలో కూడా అన్యాయం జరుగుతుందని అన్నారు. జనాభా ప్రాతిపదకన కాకుండా రెవిన్యూ విలేజ్ విస్తరణ మేరకు హేతుబద్ధీకరణ చేయాలని, బదిలీలు ఉద్యోగుల సమ్మతి మేరకు జరగాలని, సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. జీఓ 5ను సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు ఎరిస్వామి, నాగరాజు, అరవింద్, హనుమంతు, మనోజ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నాణ్యతతో చేపట్టాలి..

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లను నాణ్యతతో వేయాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం హంపాపురం గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్డును ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ధనలక్ష్మి, నంబూరి నాగరాజు, సోమర నారాయణ స్వామి, తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ పోస్టుకు ఆహ్వానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సబ్జెక్టు బోధించేందుకు కాంట్రాక్ట్ విధానంలో లెక్చరర్ను నియమిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హనుమంతనాయక్ తెలిపారు. జంతుశాస్త్రం (సైన్స్) సబ్జెక్టు పోస్టు ఖాళీగా ఉందని కాంట్రాక్ట్ 1 పద్ధతిలో బోదించేందకు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 26న గురువారం తమ ప్రామాణిక పత్రాలతో హాజరు కావాలని కోరారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలో యాడికి బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ అధ్యక్షతన 49, 82, 85 వారి యొక్క బూత్ స్థాయిలలో బిజెపి కార్యకర్తలతో కలిసి సోమవారం భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎస్సీ మోర్చా వేణుగోపాల్ తన 82 బూత్ శివ, రాజు,49 చందన గ్రామం బూత్‌లో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, రామ లక్ష్మణ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుత్తి మండలంలో సమస్యలు పరిష్కరించండి..

తహసీల్దార్‌ను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గుత్తి : గుత్తి తహసీల్దార్ పుణ్యవతిని సిపిఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. జూన్ 2న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ రే అందింప రెవెన్యూకు సంబంధించిన అర్జీ రూపాల్లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఇబ్బంది లేకుండా ఇవ్వాలని, మిగులు భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డుల్ని ఏర్పాటు చేయాలని, ఆక్రమణకుగురైన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

అలాగే గత ప్రభుత్వం లచ్చన్నపల్లి రోడ్డు పక్కన గల భూములు ప్రభుత్వ హైస్కూల్ ఆ పక్కన గల భూములు గత ప్రభుత్వంలో మొత్తం అక్రమంగా పట్టాలు చేయించుకుని పంచుకోవడం జరిగిందని, ఈ అన్నింటి పైన తహసీల్దార్ దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి జి..రామ దాసు, రాజు యాదవ్ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్‌బాబు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట రాముడు, మండల సహాయ కార్యదర్శి నరసింహయ్య, మహిళా సంఘం నియోజకవర్గ కార్యదర్శి మహమ్మదా, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, సీనియర్ నాయకులు షఫీ, దానియల్, రామకృష్ణ, రసూల్ బి పాల్గొన్నారు.

ఆత్మహత్య వ్యతిరేక సందేశంతో సెప్టెంబరు 10 చిత్రం..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : జీవితంలో కొంతమంది చిన్న చిన్న కారణాల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటారు. అలాంటి బలహీన మనస్తత్వం ఉన్నవారి ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఆత్మహత్య వ్యతిరేక సందేశంతో సెప్టెంబర్ 10 అనే చిత్రాన్ని రూపొందించామని మానసికంగా ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలని చిత్ర దర్శకుడు ఓం సాయి ప్రకాష్ అన్నారు. సోమవారం బళ్ళారి నగరంలోని పత్రికా భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10 చిత్రం జీవితంలో నిరాశ చెంది ఆశావాదాన్ని సృష్టించే వారందరికీ కౌన్సెలింగ్‌గా పనిచేస్తుందని పేర్కొన్నారు. చిత్ర సహాయ నటుడు గణేష్ రావు మాట్లాడుతూ సాయి ప్రకాష్ ఇప్పటివరకు దాదాపు 105 చిత్రాలకు దర్శకత్వం వహించారని, 90 చిత్రాలు శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాయని అన్నారు. చిత్రానికి జిజి కృష్ణ సంగీతం, సాహిత్యం, నాగేంద్ర ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించారు. చిత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. నటరాజ కాంప్లెక్స్ సినిమాస్ మేనేజర్ లక్ష్మీకాంత్ రెడ్డి, సినీ నటుడు బళ్లారి మంజు సినీ హీరో జయసింహ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముల్లంగి నందీష్ పాల్గొన్నారు.

సీపీఐ నూరేళ్ల చరిత్ర త్యాగాల భరితం

- శ్రమ జీవుల సమరాలకు వెన్నుదన్నుగా నిలిచిన సీపీఐ
- మదమెక్కిన మత శక్తుల నెదిరించిన పార్టీ
- సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి
- జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిపై భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.సోమవారం కదిరి పట్టణ 2వ మండల మహా సభ సందర్భంగా ఆర్ ఎస్ రోడ్డులో భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఎన్జీవో హోమ్ లో ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ నూరేళ్ళ చరితం...త్యాగాల భరితమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జవాబు దారిగా పనిచెయ్యాలని హితువు పలికారు. దేశంలోని నలుమూలల నుంచి అంకిత భావం కలిగిన కమ్యూనిస్టు

లంతా సమీకృతులై 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ స్థాపన జరిగి ఇటీవలే శత వార్షికోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల వారి బాధలను నిర్మూలన కోసం బ్రిటిష్ పాలకులపై అలుపెలు అలుపెరుగని పోరాటం సీపీఐ చేసిందన్నారు గ్రామీణ ప్రాంతాలలో భూమికోసం, భుక్తి కోసం, ప్రజల రాజ్యాంగ విచ్చిన్నానికి కేంద్రం కుట్ర పన్నుతోందన్నారు. నివేశ స్థలాల కోసం ఎర్రజెండా నడిపిన ఉద్యమాలు ఎన్నో ఉన్నాయన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం పాత్ర లేని పార్టీలో నేడు అధికారాన్ని కైవసం చేసుకుని దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి ఏడాది కాలం పూర్తి అయినప్పటికీ సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం జరుగుతుందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సూపర్ సిక్స్‌లో భాగమైన గ్యాస్ సబ్సిడీ నెల మాత్రమే లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిందని, తల్లికి వందనం ఏడాదికి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి రూ.15000 చెప్పి అందులో 2వేలు పాఠశాల అభివృద్ధి పేరుతో కోత పెట్టడం, తల్లికి వందనం పథకంలో సగానికి పైగా లబ్ధిదారు లకు డబ్బులు పడలేదని కార్యా లయం చుట్టూ తిరుగుతున్నారని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇంకా డబ్బులు జమ కాలేదన్నారు. హంద్రీనీవా కాలువ పథకానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకుం టున్న ప్రభుత్వం పిల్ల కాలువలు తవ్వ కుండా కేవలం లైనింగ్ పనులతో కుప్పానికి నీరు తీసుకెళ్లడం సరికాదన్నారు. రైతు ఆత్మహత్యలు, వలసలు ఆపడానికి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 100శాతం సబ్సిడీ అందించాలని కోరారు. రైతులకు కూటమి ప్రభుత్వం గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ఇంటింటి మద్యం అందిస్తుందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని గ్రామాలలో పేదలకు 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం 21మందితో నూతన మండల శాఖను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేంద్ర చౌదరి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కదిరప్ప,సహాయ కార్యదర్శి రమణ, సిపిఐ తాలూకా కార్యదర్శి నళ్ళజోడు పవన్, సహాయ కార్యదర్శి హాసన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర,

పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి మధు నాయక్,సిపిఐ మండలాల నాయకులు రెడ్డెప్ప, శ్రీ రాములు నాయుడు, చలపతి, వెంకట రమణ, మహిళా సమాఖ్య నాయకురాలు శోభారాణి భవాని విమలబాయి, ఇంద్రబాయి, శాంతమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో పేదలకు పట్టాలివ్వండి..

- తహసీల్దార్‌కు సిపిఐ నాయకుల వినతి..

విశాలాంధ్ర-లేపాక్షి : ఎన్నో సంవత్సరాలుగా జీవనం కోసం కూలి పనులు చేసుకొని బతుకుతున్న వారికి లేపాక్షి కంచి సముద్రం రహదారి లో ఉండే ప్రభుత్వ భూమిని వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు పట్టాల మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలతో కలిసి లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతి అందజేశారు. అనంతరం తాసిల్దార్ తో సిపిఐ నాయకులు మాట్లాడుతూ లేపాక్షి పొలంలోని సర్వే నంబర్ 279-5 5లో 0.58 ప్రభుత్వ భూమి ఉందని ఆ స్థలాన్ని అధికారులు పరిశీలించి పేదలకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఆ స్థలానికి ప్రధాన రహదారి నుండి రోడ్డు మార్గం కూడా అణువుగా ఉందన్నారు. ఈ స్థలంపై గతంలో సిపిఐ పార్టీ పోరాటం చేసినప్పుడు సంబంధిత రెవెన్యూ అధికారులు దారి లేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేదని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ ఆ ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని అర్హత కలిగిన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి స్థల పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి సహాయ కార్యదర్శి గౌతం కుమార్ ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారు.

విదేశంలో చిక్కుకున్న యువకుడుని సురక్షితంగా స్వదేశానికి రప్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: కొన్ని నెలల కిందట ఉపాధి కొరకు పట్టణానికి చెందిన సయ్యద్ ఫరూక్ సౌదీ అరేబియాకు వెళ్లారు. అక్కడ ఉపాధి లేకపోగా అనేక ఇబ్బందులు పడుతూ తినడానికి తిండి లేక, అనారోగ్యాల పడి ఇబ్బంది కావడంతో, ఆ క్షణంలో సయ్యద్ ఫారూఖ్ ఒక వీడియోను పంపాడు. ఆ వీడియో వైరల్ కావడంతో, సమాచారం అందుకున్న నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ద్వారా మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వెంటనే పంపడం జరిగింది. దీంతో ప్రభుత్వం చర్యలు తీసుకొని సౌదీ అరేబియా నుంచి ఇండియాకు సయ్యద్ ఫారూఖు మంత్రి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంది. పుట్టపర్తికి చెందిన ఓ ప్రైవేటు ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం కోసం నమ్మి సౌదీలోకి వెళ్లిన ఫారుక్ బలవంతపు గృహ పనులు చేయించడమే గాక ఆహారము నివాసము లేకుండా జీతం లేకుండా నరకయాతన అనుభవించినట్లు బాధితుడు తెలిపారు. దీనిపై ఆయన హరీష్ బాబుకు అప్పట్లోనే వీడియో ద్వారా వినిపించడం జరిగింది. మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రి తగు చర్యలు తీసుకొని విదేశాంగ మంత్రి, దేశ రక్షణ మంత్రి తదితరులతో చర్చించి చట్టపరంగా సయ్యద్ ఫరూకులు ధర్మవరంకు చేర్చారు. దీంతో సయ్యద్ ఫరూక్ మంత్రి కార్యాలయానికి వచ్చి మంత్రికి సెల్ ఫోన్ ద్వారా, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుకు నేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు. జూన్ 22కు భారతకు రాగా జూన్ 23న ధర్మారంలోకి రావడం జరిగిందని తెలిపారు. మంత్రి సహకారం లేకపోతే నేను జీవించే వాడినే కాదని నా జీవితాన్ని రక్షించిన ఆయన దేవుడు లాంటి వారని తెలిపారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయుల భద్రత కోసం బిజెపి ప్రభుత్వం ఎప్పుడు నిలబడి ఉంటుందన్న దానికి ఇది ఒక ప్రత్యక్ష సాక్షము అని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా అంబటి అరుణ శ్రీ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా బిజెపి పార్టీకి చెందిన అంబటి అరుణశ్రీ పదవి బాధ్యతలను, మార్కెట్ యాడ్ కార్యాలయంలో స్వీకరించారు. వీరితోపాటు 17 మంది సభ్యులు కూడా పదవీ బాధ్యతలను స్వీకరించారు. చైర్మన్‌గా అంబటి అరుణశ్రీ తో పాటు వైస్ చైర్మన్‌గా ఎం.అయ్యప్ప, సభ్యులుగా కె.అచ్చమ్మ, సాకే ఓబులేష్, సి. రాములమ్మ, కె.నాగార్జున, కె. రవీంద్ర, కె.సాంబశివ నాయక్, బి.వాణి, ఎం. నాగమణి, ఎన్.ఆజాద్ బాబు, టి.రాఘవరెడ్డి, వి.నాగూర్ బి,జి. పద్మనాభన్, టి. నాగలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షులు గొట్లూరు గ్రామం, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి ధర్మవరం, స్పెషల్ ఆఫీసర్ ధర్మవరం మున్సిపాలిటీ, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ తదితరులు బాధ్యతలను స్వీకరించారు. మార్కెట్ అభివృద్ధికి తాము అహర్నిశలు కృషిచేసి అందరికీ న్యాయం చేకూర్చితామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు అంబటి సతీష్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రెండు రోజులు తాగునీరు బంద్..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలుచోట్ల ఈనెల 24వ, 25వ తేదీలలో (రెండు రోజులపాటు) తాగునీరు సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ పార్నపల్లి వద్ద నుండి కదిరి గేటు రోడ్డు విస్తరణలో పనులలో భాగంగా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వాళ్లు పైప్ లైన్ నష్టె చేయుటకు గాను రెండు రోజులు నీటి సరఫరా ఆపివేయాల్సి వచ్చిందని తెలిపారు. నీసే పేట, పీఆర్టీ వీధి, లింగిశెట్టి పాలెం, మార్కెట్ ఏరియా, సిద్దయ్యగుట్ట, యాదవ వీధి, బ్రాహ్మణ వీధిలోని కోట, బోయ వీధి, జే జే ఆర్ నగర్, ఇందిరానగర్, సాయి నగర్, ఎర్రగుంట సర్కిల్,ప్రియాంక నగరులలో నీటి సరఫరా ఉండదని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ఆంగ్ల అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆంగ్ల అతిథి అధ్యాపక పోస్టుకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపల్ వై.ప్రశాంతి మేడం తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోస్టుకు తగిన అర్హతలు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఈ నెల జూన్ 25వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందన్నారు. కావున ఆసక్తి కలిగిన వారు 25వ తేదీ లోగా కళాశాలలో వారి బయో-డేటాతో సంప్రదించాలన్నారు.

రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కమిటీ పదవి స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలి లో 2025-26 సంవత్సరమునకు గాను నూతన రోటరీ క్లబ్ కమిటీ, నూతన ఇన్నర్ వీల్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ బిజి ఈ. కేశవరెడ్డి, పిడికి చిన్నపరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ సుమంత్ నంబూరి పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు నూతన రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ వారిచే ప్రతిజ్ఞతో పాటు పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షులుగా డి. నాగభూషణ, కార్యదర్శిగా పి. విజయ భాస్కర్, కోశాధికారిగా కె నరేందర్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కమిటీలో చైర్మన్ సుమిత్ర రాజేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన కమిటీ వారిచే బాధ్యతలను స్వీకరింపజేశారు. ఇందులో అధ్యక్షులుగా డాక్టర్. జూకూరు సుమలత. కార్యదర్శిగా ఏ.లక్ష్మి, కోశాధికారిగా కె.రాజేశ్వరి, ఐఎస్ఓగా అంబటి అరుణశ్రీ, ఈఎస్ఓగా కె.పద్మ, ఆర్గనైజింగ్ ఆఫీసర్‌గా గట్టు నాగరత్న నూతన కమిటీకి ఎంపిక కావడం జరిగింది. ఈ ఇన్నర్ వీల్ కమిటీకి సుమిత్ర రాజేష్ అధ్యక్షతన జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కారమే వేదిక లక్ష్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యమని ఇనఛార్జి ఆర్డిఓ కత్తిజూన్ కుప్రా తెలిపారు. ఆదివారం వారు ఆర్డీవో కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో ఈ వేదికను నిర్వహించారు. ధర్మవరం ఆర్ ఓ ఆర్ కింద రెండు ఫిర్యాదులు, ముదిగుబ్బ ఆర్ఓఆర్ కింద ఒక ఫిర్యాదు, రామగిరిలో పాత వే డిస్ట్రిబ్యూట్ కింద ఒక ఫిర్యాదు కలసి నాలుగు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. బత్తలపల్లి, చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి, తాడిమర్రి మండలాల నుంచి ఎటువంటి దరఖాస్తులు రాలేదని వారు స్పష్టం చేశారు. ఈ పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల అధికారులతో విచారణ చేపట్టి తప్పక న్యాయం చేకూర్చుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాలకు సంబంధించిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సయ్యద్‌కు చేయూత...

విశాలాంధ్ర-ధర్మవరం: ఉపాధి కోసం ధర్మవరం పట్టణానికి చెందిన షహీద్ ఫారుక్ సౌదీ అరేబియాకు వెళ్లి తీవ్ర ఇబ్బందులతో పాటు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న వీడియోలను ఐహెచ్ఆర్‌పీసీ సభ్యుల దృష్టికి రావడం జరిగింది. దీంతో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ కార్యాలయంలో నేషనల్ లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు లాయర్ సోమలత సయ్యద్ ఫారూఖును ఇండియాకు తెప్పించేందుకు పలు తీసుకున్న చర్యలను వివరించారు. సౌదీ అరేబియాలో ఉన్న తమ ఆర్గనైజేషన్ మెంబర్ ఒకరు నెలపాటు సయ్యద్ ఫరూక్‌తో ఉండి లీగల్‌గా కావలసిన సహాయ సహకారాలను అందించడంతో పాటు ఆర్థికంగా కూడా సహాయం అందించి ఇండియాకు వచ్చేంతవరకు మా ఆర్గనైజేషన్ వెన్నంటి ఉందన్నారు. సౌదీ అరేబియాలో ఇప్పటికి దాదాపు 50 మంది భారతీయులు కూలీలుగా వెళ్లిన వారు కూడా ఇబ్బందులు పడుతున్నారన్న విషయం మాకు తెలిసిందని, చట్టపరంగా మా సంస్థ పరంగా బయటకి తెస్తామని తెలిపారు. సౌదీ అరేబియాతో పాటు మరికొన్ని దేశాలలో భారతీయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ప్రధానమంత్రి మోడీకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్, సత్య కుమార్ యాదవ్ కు తెలియజేస్తామని తెలిపారు. సయ్యద్ ఫరూక్ ఇండియాతో పాటు ధర్మవరానికి రావడానికి కృషి చేసిన కేంద్ర విదేశీ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ కు, మంత్రి సత్య కుమార్ యాదవ్కు, ఇంచార్జ్ హరీష్ బాబుకు ప్రత్యేకంగా మా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

లే ఔట్లలో పంచాయతీ రోడ్లు మాయం..

పంచాయతీ స్థలానికి శఠగోపం..

విశాలాంధ్ర-లేపాక్షి : లేఔట్లలో 'పంచాయితీ నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డు, డ్రైనేజిలు మాయం చేసిన సంఘటన లేపాక్షిలోని ఓ లేఔట్లలో వెలుగు చూసింది. లేపాక్షిలోని సర్వేనెంబర్ 279-7లో 0.98 సెంట్లు 18 జూన్ 2021న తీర్మాణం ద్వారా లేఔట్‌కు పంచాయతీ అధికారులు అనుమతులు ఇచ్చారు. అయితే అధికారుల పర్యవేక్షణలో అప్పట్లో రోడ్డు, డ్రైనేజిలు, విద్యుత్ సౌకర్యం, నీటి వసతి తదితర వాటిని పూర్తి చేసిన అనంతరమే అనుమతు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. సంబందిత లేఔట్ యజమాని ఈ భూమిని ఓ యాజమానికి చెందిన అధికార ప్రతినిధి సురేషుకుమార్ యజమాన్ మంజయ్య శివమూర్తి 2024లో డ్యాకుమెంట్ నెంబర్లు 8058/2024. 7992/2024లో కొనుగోలు చేసారు. అప్పటిలో రోడ్డు. డ్రైనేజీలు ఉన్నప్పటికీ ప్రస్థుతం, అవి లేకపోవడంతో ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీకి కేటాయించాల్సిన స్థలం కూడా వదలకుండా ప్రస్థుతం ఆ భూమిని ట్రాక్టర్తో దున్నేశారు. నిబంధనల మేరకు పంచాయతీకి కేటాయించిన స్థలాన్ని గాని, డ్రైనేజీలు, రోడ్లును ధ్వంసం చేసినా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఈ సర్వేనెంబర్ భూమికి వెనుక భాగంలో 0.56 సెంట్ల విలువ గల ప్రభుత్వ భూమి ఉంది. అయితే గతంలో ఎన్నోసార్లు ఆభూమిని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని చూసినప్పటికీ దారి లేక పోవడంతో వదిలేసారు. అయితే లిఇప్పుడు అధికారులు దృష్టి పెడితే ఆ భూమిలోకి వెళ్లడానికి పంచాయితీ రోడ్లు అనువుగా వున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు దృష్టిపెట్టి ఆక్రమణలో వున్న రోడ్డు, డ్రైనేజిలకు విముక్తి కలిగిస్తే భవిష్యత్లో పేదలకు ఇచ్చేస్థలాలకు లేదా ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే అవకాశం ఉంది. గతంలో లేఔట్ అనుమతులు పొందిన యజమాని మదన్మోహన్ వివరణ కోరగా పంచాయతీ నిబంధనలకు అనుగుణంగా లేఔట్ ఏర్పాటు చేసినపుడు రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేశారని, ఉన్న పరిస్థితిలో ఆ భూమిని చట్టపరిధిలోనే మరో వ్యక్తికి అమ్మడం జరిగిందన్నారు. లేపాక్షి పంచాయితీ కార్యదర్శి నాగరాజును వివరణ కోరగా కార్యదర్శిగా 15 రోజుల క్రితమే బాధ్యతలు తీసుకున్నామని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

సాగుదారులకు భూములు, అనుభవం దారులకు ఇంటి పట్టాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని పందిపర్తి పొలం 384/ 340 సర్వే నంబర్లు గత పది సంవత్సరాల నుండి సాగులో ఉన్న భూమిలేని నిరుపేదలకు భూమిపై హక్కు కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 700 లో గత మూడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివాసమున్న ఇల్లు లేని నిరుపేదలు 150 మందికి హక్కు పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆరు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చి పక్కా ఇల్లు కట్టించాలని సోమందపల్లి మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించి ఆరు నెలలుగా ఇచ్చిన వ్యక్తిగత అర్జీలకు ఆన్లైన్ చేయాలని, గ్రీవెన్స్‌లో సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని సివిల్ సప్లై డీటీ మోహన్‌కు నాయక్ సోమవారం వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన డిటి మీరు ఇచ్చిన అర్జీని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారం దిశగా న్యాయం చేస్తామని అదేవిధంగా మీరు సాగు చేస్తున్న భూములకు హక్కు కల్పిస్తామని మీరిచ్చిన వ్యక్తిగత అర్జీలకు సచివాలయాల పరిధిలో ఆన్లైన్ చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి బాలస్వామి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజగోపాల్ సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అంజనమ్మ గంగరాజు బాబ్జాన్ నవీన్ ఏ రామాంజనేయులు మల్లేష్ బేబీ శివమ్మ భూదేవి పాల్గొన్నారు.

మడకశిరలో జూన్ 26న మెగా జాబ్ మేళ..

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, శ్రీ సత్య సాయి జిల్లా మడకశిరలో ఈ నెల 26వ తేదీన (గురువారం) ఉదయం 9:00 గంటలకు మధుగిరి రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ సోమవారం తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళాలో సుమారు 20 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ మేళా కార్యక్రమానికి మడకశిర శాసన సభ్యులు రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, డా.రెడ్డీస్, కియా ఇండియా, ఎస్ఐఎస్, గ్లోబిన్, డిస్టిల్, సంగ్వా, ఇంజీ, గ్రో ఎంఎస్సీ, ఇండియన్ డిజైన్స్, క్రెడిట్ యాక్సెస్, హ్యూండై మొబిస్, ఎల్ఎంఎస్, కేఐఎంఎల్, ఏసీటీ, డీఎస్సీ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన అభ్యర్థులు పాల్గొనవచ్చు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 12,000ల నుండి రూ. 30 వేల వరకు జీతభత్యాలు లభించనున్నాయని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ విద్యార్హత పత్రాల జిరాక్స్, ఆధార్ కార్డు తీసుకురావాలి అన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం పై సమగ్రంగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో డిపిఓకు ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక సూచనల మేరకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంటి పన్నులు నీటి పన్నులు, బిల్డింగ్ అప్రూవల్ తదితర పంచాయితీ నిధులను చేయని పనులకు ఇష్టారాజ్యంగా డ్రా చేశారన్నారు, వసూళ్లు చేసిన పన్నుల వివరాలు అడిగినా సమాధానం దాటవేస్తున్నారన్నారు, నిధుల దుర్వినియోగంపై వెంటనే చర్యలు తీసుకోవాలనీ కోరారు.

బస్ సర్వీసును కొనసాగించండి ..

విశాలాంధ్ర-గుడిబండ: రొల్ల గుడిబండ మండలాలకు చెందిన ప్రజలు నిత్యం హిందూపురం పట్టణానికి వెళ్లి వస్తుంటారు. గుడిబండ మండలంలోని ప్రజలు విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో హిందూపురం నుండి ఎం రాయపురం ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండడంతో ఎంతో ఉపయోగకరంగా ఉండేదని సర్వీసులు ఆపేయడం వల్ల అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని పేర్కొంటున్నారు. ఉదయం 5 గంటలకు ఎం.రాయపురం నుండి బయలుదేరి మధుడి రొల్ల, మందలపల్లి, గుడిబండ, జంబలబండ,మడకశిర మీదుగా హిందూపురం వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ఉపయోగంగా ఉండేదని అలాగే ఉదయం అమరాపురం నుండి అనంతపురం వెళ్లే ఆర్టీసీ బస్సుకు వెళ్లే ప్రయాణికులకు ఆలస్యమైతే ఎం రాయపురం నుండి హిందూపురం వెళ్లే ఆర్టీసీ బస్సులో వెళ్లి అనంతపురం చేరుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉండేది. తిరుగు ప్రయాణానికి హిందూపురంలో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి 9 గంటలకు ఎం.రాయపురం చేరుకునే బస్సులో ఉదయకముంది ప్రయాణికులు ప్రయాణించి రాత్రి 9 నుండి 10 గంటల మధ్యలో వారి వారి గమ్యస్థానానికి చేరుకోవడానికి ఎంతో ఆస్కారం ఉండేది. మడకశిర ఆర్టీసీ డిపో మేనేజర్, మడకశిర ఎమ్మెల్యే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కొనసాగించాలని కోరుతున్నారు.

ప్రతిభావంత విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది మార్చిలో జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్లత, వారికి నగదు బహుమతితో సత్కరించి అభినందనలు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో బాగా చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సీనియర్ బైపీసీలో లతీఫ్, ఈఏపీ సెట్ లో మంచి ర్యాంకు సాధించారని. ఎంపీసీలో నవరత్న, అమరావతిలో విట్టు కళాశాలలో సీటు లభించిందన్నారు. వీరందరినీ సన్మానించి అభినందనలు తెలిపారు. అధ్యాపకులు నారాయణస్వామి, చంద్రమౌళి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం..

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆర్.ఎస్.ఎల్.ఎన్ మూర్తి మే 30 వతేదీన పదవీవిరమణ పొందారు. ఈ మేరకు సోమవారం అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, క్లస్టర్ ఉపాధ్యాయులు కలసి వారిని పాఠశాల యందు పూల మాల మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. మూర్తి సార్ నిబద్ధతతో వృత్తికే అంకితం చేసి తన విద్యార్థులకు సేవలు అందించారాని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పదోన్నతి పొంది అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన శ్రీమతి లతా మేడం గారిని సాధారంగా ఆహ్వానించడం జరిగింది.అదేవిదంగా బదిలీ పైన వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శ్రీవరప్రసాద్ సార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా, క్లస్టర్ సెక్రటరీ సుధాకర్,రొళ్ల ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీయాంజరప్ప, రత్నగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నారాయణప్ప, అలుపనపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, గోవిందరాజులు కృష్ణమూర్తి, క్లస్టర్ ఉపాధ్యాయులు తిప్పేస్వామి, ఆంజనేయులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

భూ సేకరణ ఆపండి మహా ప్రభో

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో భూ సేకరణ ఆపండి మహాప్రభువు అంటూ సిపిఎం నాయకులు తహసిల్దార్ నటరాజ్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెజ్ పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించకపోవడం, మళ్లీ భూసేకరణ చేయడం అన్యాయమన్నారు. వీరాపురంలోని వలస పక్షుల నివాస భూములను మినహాయించాలని, అనుమతి లేకుండా కొత్త భూములు సేకరించడం ఆపాలని, ఇప్పటికే సేకరించిన భూముల్లో పరిశ్రమలు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిపియం మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, ఆనంద్, రైతులు గంగప్ప, పాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

విశాలాంధ్ర-అగళి : మడకశిర బీజేపీ కార్యాలయంలో సోమవారం శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ దేశం ఒక్కటే, ఈ దేశానికి జెండా కూడా ఒకటే ఉండాలి. ప్రాంతాలు వేరైనా చట్టాలు రాజ్యాంగం ఒక్కటే ఉండాలన్నా నినాదాన్ని శాంప్రసాద్ ముఖర్జీ చాటారన్నారు. దేశంలో కాశ్మీర్ వెళ్లాలంటే వీసా కావాలా?.. హక్కులు ఒక వర్గానికి ప్రాంతానికి పరిమితం చేస్తారా?.. ఈ విధానం తప్పు అని ఎదిరించి కాశ్మీర్ వెళ్లి తన ప్రాణాలను బలిదానం చేసిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు. దేశం ఐక్యం కోసం ఆయన బలిదానం ఇచ్చిన రోజున్నారు. కార్యక్రమంలో మడకశిర అసెంబ్లీ కిసాన్ ఇంచార్జ్ కె ఆర్ వి గుప్తా కిసాన్ మోర్చా గ్రామ కమిటీల ఇన్చార్జ్ నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ ఎంకప్ప జిల్లా మార్కెట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ నారాయణప్ప చీపులేటి నరసింహప్ప నారాయణ, విరుపాక్షి రుద్రే గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం నియోజకవర్గానికి ప్రతేకత

సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉంది అని తెలుగుదేశం పార్టీ బలం బలగం కార్యకర్తలేనని తెలుగుదేశం పార్టీ పట్టణ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ తెలిపారు. పరిటాల శ్రీరామ్ సూచనలు మేరకు గాంధీనగర్ సర్కిల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ పార్టీ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ , 40 వార్డులలో ఉన్నటువంటి వార్డుల అధ్యక్షులు వార్డు కమిటీ మెంబర్లు, కస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, సెక్షన్ ఇన్చార్జిలు తదితర వారితో సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ 40 వార్డులకు గాను వార్డు కమిటీలను పట్టణ కమిటీలను పట్టణ అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని, వార్డులలో కష్టపడి పనిచేసిన వారికి వార్డు కమిటీలలో పదవులకు ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. తదుపరి నియోజకవర్గంలోని ఏడు మందికి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్న ఏడుగురికి రూ.4,60,656 చెక్కులను కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పరిటాల శ్రీరామ్, ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలను తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 24, జూన్ 2025

రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలం బళ్ళారి పత్రికా భవన్‌లో సోమవారం అంతర్గత రిజర్వేషన్ల అమలును ఆయా రాష్ట్రాల విచక్షణకే వదిలి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసి ఆరు నెలలకు పైగా గడిచింది, కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను పేర్కొంటూ అంతర్గత రిజర్వేషన్ల అమలును పదే పదే ఆలస్యం చేస్తోంది. దళిత, వెనుకబడిన వర్గాల అనుకూలమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెబుతున్న చర్య ఖండించదగినదని రిజర్వేషన్ పోరాట కమిటీ భాస్కర్ ప్రసాద్ అన్నారు. ఈరోజు నగరంలోని పత్రికా భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంతర్గత రిజర్వేషన్లకు అనుకూలంగా ఉన్నానని చెబుతూ అన్ని వేదికలు మరియు సమావేశాలలో మాదిగలపై పదే పదే దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. అంతర్గత రిజర్వేషన్లను అమలు చేయకుండా కుల గణన కోసం ఆయన పదే పదే ఒత్తిడి తెస్తున్నారు, తద్వారా రాష్ట్రంలోని దాదాపు 40 లక్షల మంది మాదిగలను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా, చదువుకున్న నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల వయోపరిమితిని మించిపోవడం అన్యాయం. ఎల్జీ హావనూర్ నివేదిక, సదాశివ కమిషన్ నివేదిక, కాంతరాజ్ నివేదిక, మధుస్వామి నివేదిక ఆధారంగా డేటాను సేకరించి అంతర్గత రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని భాస్కర్ ప్రసాద్ ముఖ్యమంత్రిని కోరారు. అంతర్గత రిజర్వేషన్లను అమలు చేయడంలో ఈ జాప్యానికి కాంగ్రెస్ పార్టీలోని ఇతర నాయకులు, హెచ్ సి మహదేవప్ప, ఆర్ బి తిమ్మాపూర్ మునియప్ప, హెచ్ ఆంజనేయ, ఇతరులు ప్రత్యక్ష బాధ్యత వహించాలని ఆయన ఆరోపించారు. కుల గణనగా అంతర్గత రిజర్వేషన్ అమలును పదే పదే వాయిదా వేస్తే, రాష్ట్రవ్యాప్తంగా 5 డివిజన్ల నుండి అంతర్గత రిజర్వేషన్ల కోసం పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల జాతీయ రహదారులను దిగ్బంధించి నిరసన చేపడతారు. నిరసన తేదీని త్వరలో నిర్ణయించనున్నారు. రిజర్వేషన్ పోరాట కమిటీ సభ్యులు సికె రఘు, శివశంకర్, మాల్యప్ప, లక్ష్మణ్ భండారి ప్రతాప్, హనుమంత్ రెడ్డి, వినోద్ కుమార్ తదితర లు పాల్గొన్నారు.

న్యాయం కోసం యువత పోరుబాట

విశాలాంధ్ర–యాడికి: ఎన్నికల సమయంలో యువతను మభ్యపెట్టి జాబ్ క్యాలెండర్ని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ హామీ అంటూ తప్పుడు వాగ్దానాలతో ఓట్లు వేయించుకున్న చంద్ర బాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా మరిచిపోయారు. ఈ మోసాన్ని గుర్తించిన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు–యువత కలిసికట్టుగా యువత పోరుబాట పేరుతో ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమానికి మద్దతుగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తమ సంఘీభావం ప్రకటించారు. యువత హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన సమయం ఇది అని పేర్కొంటూ, ప్రభుత్వాన్ని నెరవేర్చని హామీలపై నిలదీయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యువత పోరుబాట ఉద్యమానికి సంఘీభావంగా మాజీ జెడ్పీటీసి వెంకట్రామిరెడ్డి యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు, కేశవరెడ్డి, సత్య, ముత్యాల రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బుజ్జి, పెద్దపేట లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహళ్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ విడపనకల్లు మండలంకు బదిలీ అయిన ఉపాధ్యాయుడు జగదీష్బాబును గ్రామస్థులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీల్లో భాగంగా 9 సం వత్సరాలు విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడును శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి గ్రామ పూర్వ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

విద్య వ్యాపారం..
ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి ఐక్యవేదిక నాయకులు డిమాండ్

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో వివేకనంద, మహేశ్వరి, జ్యోతి, ఏవి ఆర్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని దీనిని అరికట్టాలని కోరుతూ సోమవారం ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ విద్యార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయాల్లో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఒకవైపు అధిక ఫీజులతో సతమతమవుతున్న మధ్య తరగతి వర్గాల వారు ఈ ఏడాది భారీగా పెంచిన పుస్తకాల ధరలతో షాక్ అవుతున్నారని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు సొంత సిలబస్ పేరుతో పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ముద్రించిన పుస్తకాల ధరలు రూ.వందల్లో ఉంటే,ప్రైవేట్ విద్యా సంస్థలు ముద్రించిన వాటి ధరలు రూ.వేలల్లో ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా బస్ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు పుస్తకాలు, ఇతర సామగ్రి అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం వారు తాసిల్దార్ మహబూబాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎస్సీ ఎస్టీ విద్యార్థి ఐక్యవేదిక నాయకులు సాకే పురుషోత్తం, రాజశేఖర్, ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

నివేదిత రెడ్డిని ఆశీర్వదించిన మెట్టు గోవిందరెడ్డి

విశాలాంధ్ర–కణేకల్లు: కణేకల్ సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి మనవరాలు నివేదిత రెడ్డి హాఫ్ సారి ఫంక్షన్ బళ్లారి పట్టణం స్టార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గౌ శ్రీ మెట్టు గోవిందరెడ్డి హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మండల నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర–యాడికి: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొం టున్న పలు సమస్యలు పైన యాడికి మండలంలోని గ్రామ సర్వేయర్లు ఆధ్వర్యంలో సోమవారం యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలంలో పోస్టింగ్ అవ కాశం ఇవ్వాలని, అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలని కోరుతూ మా న్యాయపరమైన విన్నపాలు పరిష్కారం చూపే వరకు పెన్‌డౌన్ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సర్వేయర్లు మౌలాలి, మహబూబ్ బాషా, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, భార్గవ్, దావూద్, నారాయణస్వామి పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుడికి ఘన నివాళి

విశాలాంధ్ర–శింగనమల: మండల పరిధిలోని పెరవలి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తూ వెట్టి. ఈశ్వరయ్య ఆదివారం సాయంత్రం తన స్వగ్రామం పెరవలి లో ని తన ఇంటి లో మరణించారు. విషయం తెలుసుకున్న శింగనమల మండల తహసిల్దార్ పి. శేషారెడ్డి, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.ఓబులేసు, గ్రామ రెవెన్యూ సహాయకులు ఈశ్వరయ్య పార్తివ దేహానికి, పూలమాలలువేసి నివాలులర్పించారు.

కార్మికుల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర–గుంతకల్లు: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరవేదిక సమ్మెకు గుంతకల్ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా 15వేల మంది మున్సిపల్ ఇంజనీరింగ్ మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పార్కులు, టౌన్ ప్లానింగ్ పలు విభాగాలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రధానంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం 29 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాల నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ఎటువంటి ఆంక్షలు లేకుండా కార్మికుల కుటుంబాలకు వర్తింప చేయాలినీ, ఇంజనీరింగ్ కార్మికులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలి, ఏదైనా ప్రమాదం జరిగి కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా. ఇన్సూరెన్స్ వర్తింప చేయాలి, ఇంజనీరింగ్ విభాగాల పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు అంటే మున్సిపాలిటీకి వెన్నుముక లాంటివారు అటువంటి వారి సమస్యలు పరిష్కరించలేక పోతున్నారంటే ఈ ప్రభుత్వ పాలన తీరు ఎంత చేతకాని పనితీరు కనిపిస్తుందనీ అన్నారు.వెంటనే మున్సిపల్ శాఖ మంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను రాష్ట్ర పట్టణ ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఇప్పటికైనా మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాలు మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యక్షంగా ఈ ఉద్యమంలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు. పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే ఎం. బాషా, షాష, చంద్రశేఖర్, రాము నాయక్, ఖాదర్, వంశీ, మక్బూల్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి అన్యాయం జరిగితే సహించేది లేదని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ అధికారుల సమక్షంలో మాట్లాడుతూ కొంతమంది అధికారులు కార్మికులతో లంచాలు తీసుకుంటూ కార్మికులను అన్యాయం చేస్తున్నారని, గత కొన్ని నెలలుగా కార్మికుల జీతాలలో కోతవేసి కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. ఈ విషయంలో కమిషన్ వంశీ భార్గవ్ చొరవ తీసుకొని కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, అవినీతి అధికారులపై తక్షణమే చర్య తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా కార్యక్రమం విరమించారు.

నాణ్యత ప్రమాణాలతో మరమ్మత్తు పనులు చేయండి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : రూ.34 కోట్లతో చేపట్టిన హెచ్చెల్సీ మరమ్మత్తు పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి చేయాలని క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ మునీరాబాష సూచించారు. హెచ్ఎల్సీ సబ్ డివిజన్ పరిధిలో 115వ కి.మీ. నుండి 189 కి.మీ. వరకు జరుగుతున్న 11 మరమ్మత్తు పనులను ఆయనతో పాటు క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందం పరిశీలించారు.హెచ్ఎల్సీలో అత్యంత అవసరమైన 11పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.34 కోట్లు కేటాయించిందని.. ఇందులో యూటీలు, బ్రిడ్జిలు ఉన్నాయన్నారు. వాటిని నాణ్యతగా చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈఈలు రమేష్, పార్థసారథి, డీఈలు చంద్రశేఖర్, దివాకర్‌రెడ్డి, ఏఈలు రమణారెడ్డి, ఓబుళరెడ్డి, నరేంద్రమారుతి, అల్తాఫ్, నజీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

విశాలాంధ్ర–నంబులపూలకుంట: మండల పరిధిలోని పలు గ్రామాలలో బీజేపీ పార్టీ నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్,సీనియర్ నాయకులు కశెట్టి రామమోహన్, మాజీ మైనార్టీ అధ్యక్షుడు చాంద్ బాషా,మాజీ మండల అధ్యక్షుడు గురివిరెడ్డి, గూటిబైలులో జిల్లా ఆర్టీఏ కన్వీనర్ జయరాములు సోమవారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్టికల్ 370 రద్దుకు ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. అనంతరం మండల పరిధిలోని పలు పాఠశాలల్లో మొక్కలు నాటారు.

వీరారెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర–గుత్తి: పట్టణం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ గుత్తి పట్టణంలోని జడ్. వీరా రెడ్డి కాలనీలో సరైన రోడ్ నిర్మాణం, లేనందున వర్షాకాలంలో రోడ్లు గుంతలతో అధ్వాన పరిస్థితిలో ఉన్నందున ప్రజలకు రాక పోకలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయాలని వీధి లైట్లు ఏర్పాటు చెయ్యాలని అదే విదంగా గుత్తి పట్టణంలో పలు సమస్యల పై, రోడ్ మారమ్మత్తులపై, నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుత్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ కు అర్జీ ను అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రామ కృష్ణ కె వి పి ఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, నవీన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ కుమార్,రంగస్వామి,చందు, సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యామిత్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర–ఉరవకొండ : స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులపాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద మంజూరైన విద్యామిత్రా కిట్లను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు యూనిఫార్మ్, షూస్–సాక్సు, బ్యాగులు, బెల్టు, టై, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ తో సహా ఉన్న విద్యా మిత్ర కిట్లను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్యం కేశవ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి వార్డ్ సభ్యులు మీనగా రామాంజనేయులు, ఎస్సీ సెల్ నాయకులు వరప్రసాద్ స్కూల్ ఛైర్మన్ హరి, వైస్ చైర్మన్ చాబాల చంద్రశేఖర్, స్టోర్ డీలర్ నరసింహులు, పాఠశాల ప్రిన్సిపల్ జయమ్మ, లైబ్రరీ కుల్లాయమ్మ మేడం రమా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్యామప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర–కణేకల్లు: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత డా. శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ ను కణేకల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల అధ్యక్షులు కురుభ తిప్పేస్వామి, మాజీ మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, సీనియర్ నేత నాగభూషణం, పార్టీ నాయకులు బ్రమ్మ సముద్రం కురుభ నాగరాజు, బూత్ కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "దేశం కోసం, ఒకే దేశం ఒకే రాజ్యాంగం అనే సంకల్పంతో తన ప్రాణాలను అర్పించిన మహానేత డా.శ్యామప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశ ప్రజలకు చిరస్మరణీయం" అని అన్నారు.

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

విశాలాంధ్ర–గోరంట్ల: పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణం లోని శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు, ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, శంకర,అశోక్,లక్ష్మి దేవి, లక్ష్మారెడ్డి, ఆది వెంకటేష్ ,జయరాం నాయక్, పీవీ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.